జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 9 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 4

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి

మిగతా 2 లో...



# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

- అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం
- చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు,విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన

మిగతా 2 లో...

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన పోలీసు కమిషనర్





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.ఖమ్మం పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సిటీ అర్మ్‌డ్ పోలీస్ హెడ్ క్వాటర్స్ ఆవరణలోని ఇటీవల ప్రారంభమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మితమైన షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ను బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ కుటుంబాల కోసం ఆధునిక సౌకర్యాలు, శిక్షణ, కోచింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం

మిగతా 2 లో...

## ఖమ్మం రూరల్ KGBV పాఠశాల ఆకస్మిక తనిఖీ...

- రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు

2 లో...



## సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది




- మాతా-శిశు ఆరోగ్యం మెరుగుదలపై దృష్టి పెట్టాలి
- మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలి
- సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆరోగ్యకరమైన తల్లి తోనే ఆరోగ్యవంతమైన కుటుంబం, బలమైన సమాజానికి పునాది అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాలలో మూడో రోజు సందర్భంగా జిల్లా స్థాయి సురక్షిత మాతృత్వ దినోత్సవం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి...)
లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు.తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)
ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని, భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వమే సమాజ అభివృద్ధికి పునాది

(మొదటి పేజీ తరువాయి...)
అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం అనేది ఒక కుటుంబానికే కాకుండా మొత్తం సమాజ ఆరోగ్య స్థితిని ప్రతిబింబించే కీలక సూచిక అని అన్నారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడితేనే శిశువుల ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం, సమాజ అభివృద్ధి సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.మాతా-శిశు మరణాల తగ్గింపులో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి మంచి ఫలితాలు సాధించినప్పటికీ, ఇంకా మరింత మెరుగుదల అవసరమని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో మాతా-శిశు ఆరోగ్య సేవలను బలోపేతం చేయడంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,అంగన్వాడీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని అన్నారు. హైరిస్క్ గర్భిణీలను తొందరగా గుర్తించడం, సమయానికి సరైన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరణాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రతి గర్భిణీని తొలి దశలోనే నమోదు చేయడం,క్రమం తప్పకుండా గర్భధారణ పరీక్షలు నిర్వహించడం, హీమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షలు, అవసరమైన పోషకాహార సూచనలు ఇవ్వడం, ఐరన్ మరియు ఫోలిక్ ఆమ్ల మాత్రలు సమయానికి అందించడం తప్పనిసరి అని సూచించారు. రక్తహీనత,రక్తపోటుగర్భకాల మధుమేహం వంటి సమస్యలను సబ్ సెంటర్,పీహెచ్‌సీ,సీహెచ్‌సీ స్థాయిలలో సమర్థంగా గుర్తించి చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు .ప్రతి ఆరోగ్య కేంద్రంలో తల్లి-శిశు సేవలను విస్తరించి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గర్భధారణ ప్రారంభ దశ నుంచి ప్రసవానంతర కాలం వరకు నిరంతర వైద్య సేవలు అందించడం అత్యంత కీలకమని తెలిపారు. తల్లిపాలు ఇవ్వడం,శిశు పోషణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించడం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంపై చైతన్యం కలిగి ఉండాలని, ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని విశ్వసించి వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం పొందేలా వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.జిల్లాలో సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు.ఈ ఏడాది చివరి నాటికి మాతృ మరణాలు, శిశు మరణాలను సున్నాకి చేరేలా కృషి చేయాలని వైద్య అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. హై రిస్క్ కేసులను ముందుగానే గుర్తించి, క్రమం తప్పకుండా ఫాలో అప్ చేస్తూ సమన్వయంతో పని చేస్తే లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, అడిషనల్ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. బి. చందు నాయక్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. వేణు మాధవ రావు, ప్రోగ్రాం అధికారిణి డా.బిందు శ్రీ, గైనకాలజిస్ట్ డా.యామిని,సైకియాట్రిస్ట్ ఎం.డి. డా. సోహైల్, డా. చేతన్, పిల్లల వైద్యుడు, డా.షమా ఫిర్దౌస్, ఎం.డి.మెడిసిన్, డెమో సుబ్రమణ్యం, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, ఖాదర్ బీ,దుర్గ, ఎన్.హెచ్.ఎం.డి.పి.ఎం.తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని షటిల్ బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన పోలీసు కమిషనర్



(మొదటి పేజీ తరువాయి...)
చేసుకొని మానసిక ఉల్లాసంతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిదంగా శారీరక దారుఢ్యం కోసం షటిల్ బ్యాడ్మింటన్ కోర్టును పోలీసు సిబ్బందికి అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఇటువంటి సౌకర్యాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంలో అహర్నిశలు కష్టపడి పనిచేసిన పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు (ఏఆర్) కుమారస్వామి,విజయబాబు, ఏఆర్ ఏసిపి లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఎస్బి ఏసిపి మహేష్, సిసిఎస్ ఏసీపీ సర్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కామరాజు, శ్రీశైలం,సాంబశివరావు సురేష్, నాగుల్ మీరా, ఇన్స్పెక్టర్లు రాజిరెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ KGBV పాఠశాల ఆకస్మిక తనిఖీ...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఖమ్మం రూరల్ KGBV పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో విడివిడిగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యా స్థాయి, మరియు వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. పిల్లలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, వారి పరిజ్ఞానాన్ని కూడా పరిశీలించారు. తరగతి గదులు మరియు వసతి గృహాన్ని సందర్శించిన కమిషన్ సభ్యులు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**'చిన్నారి' కార్యక్రమంపై ప్రశంసలు**

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి కేంద్రాలు మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అమలు చేస్తున్న 'చిన్నారి' కార్యక్రమంపై కమిషన్ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లోని బాలికలకు లైంగిక దుర్వినియోగాలపై అవగాహన కల్పించడం, రక్షణ చర్యలను తెలియజేయడం వంటి చర్యలను అభినందించారు.

ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ మరియు జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ సభ్యులు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీమతి చందన, సరిత,జిల్లా సంక్షేమ అధికారిని శ్రీమతి వేల్పుల విజేత, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామరావు , జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, జిల్లా బాలల సంరక్షణ అధికారి విష్ణు వందన, జిల్లా హబ్ కోఆర్డినేటర్ సమీన్, రఘునాధపాలెం MPDO ఆషిక్ కుమార్, ఖమ్మం అర్బన్ CDPO వీరభద్రమ్మ, ఖమ్మం రూరల్ CDPO కమల ప్రియా, GCDO రూబీ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత రైతులకు త్వరితగతిన న్యాయం చేయాలి

- సీనియర్ సిపిఎం నాయకులు దివ్వెల వీరయ్య..



**మధిర ప్రజా జ్యోతి** ఇటీవల బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్ని ప్రమాద బాధిత రైతులకు సత్వరమే నష్టపరిహారం అందించాలని మధిర తాసిల్దార్ రాంబాబు కలిసి ప్రమాద బీమా వివరాలను అడిగి తెలుసుకుని సత్వరమే న్యాయం చేయాలని సిపిఎం సీనియర్ నాయకులు వీరయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాజీ కోల్డ్ స్టోరేజ్ లో నిల్వ ఉంచుకున్న తెలంగాణ, ఆంధ్ర రైతులు సంబంధించిన మిర్చి సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాదం ద్వారా దగ్ధం కావడం చాలా బాధాకరమని. దీని కోసం ప్రమాద బీమా వర్తించటం కోసం రైతులు తమ వద్ద ఉన్న బాండు, ఆధార్ కార్డు, మరియు బ్యాంకు పాస్ పుస్తకాల జిరాక్స్ ను మధిర తాసిల్దార్ కార్యాలయంలో త్వరగా అందించాలని, ఆయన రైతులను కోరారు అలా అందించిన రైతులను గుర్తించి ప్రమాద బీమా కంపెనీకి పంపించడం జరుగుతుందని రైతులందరూ తొందరగా తాసిల్దార్ కార్యాలయానికి అందించగలరని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి కమిటీకి మరియు అధికారులకు సహకరించగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కోల్డ్ స్టోరేజ్ పోరాట కమిటీ కన్వీనర్ దివ్వెల వీరయ్య,కోకన్వీనర్ గువ్వల సీతారాం రెడ్డి పడకండి మురళి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు

- టీజీఎస్సీపీసీఆర్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టి జి ఎస్ సి పి సి ఆర్ ) చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లాను సందర్శించారు.ఈ సందర్భంగా రఘునాధపాలెం మండలంలో సర్పంచులు,పంచాయతీ కార్యద ర్శులు,ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు, ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత అధ్యక్షుతన నిర్వహించారు.సమావేశంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య హక్కు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయిలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు (వీసీపీసీస్ ) మరింత చురుకుగా పని చేసి, బాలల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.త్వరలోనే రఘునాధపాలెం మండలాన్ని బాల్య వివాహ రహిత మండలంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.దీనికి స్పందించిన సర్పంచులు కూడా తమ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ,గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ జిల్లా లోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను పటిష్టం గా బాలల రక్షణ కోసం పనిచేసేలా, బాలల హక్కులను తెలియచేసేలా ప్రణాళికా బద్దం గా ముందుకు తీసుకెళ్తామని తెలియచేసారు. జిల్లా ఆరోగ్య శాఖ అధికారి రామారావు మాట్లాడుతూ పోలియో రహిత జిల్లా గా ఖమ్మం జిల్లా ఉందని, ఆరోగ్యమైన బాలలను తయారు చేయడం లో మా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తుందని తెలియ చేశారు.బాలల హక్కుల కమిటీ మెంబెర్ చందన మాట్లాడుతూ బాల్య వివాహలను అరికట్టాలని దాని కొరకు ప్రతి సర్పంచ్ దగ్గర బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది.బడికి వెళ్ళని పిల్లలు ఎంతమంది, స్కూల్ మానివేసిన పిల్లలు ఎంతమంది అనే లెక్క తప్పకుండా ఉండాలని దాని ఆధారంగా బాలల పరిరక్షణ ప్రణాళికలు తయారు చేయాలనీ తెలియచేసారు.మరొక సభ్యురాలు సరిత మాట్లాడుతూ తల్లి దండ్రులు,టీచర్స్ ఎంత ముఖ్య భూమి క పోషిస్తారో, గ్రామ పెద్దలు గా సర్పంచులు కూడా పిల్లల పరిరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు.జిల్లాలోని వీసీపీసీ లు సమర్థవంతంగా పనిచేస్తున్నందుకు చైర్‌పర్సన్ సంతృప్తి వ్యక్తం చేసి, యంత్రాంగాన్ని అభినందించారు.

## ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్యం పై అవగాహన

- ఆరోగ్యం విషయంలో అప్రమత్తతతో ఉండాలి
- ఆర్టీసీ తార్నాక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్




**సత్తుపల్లి ఏప్రియల్08(ప్రజా జ్యోతి)**ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటూ అవగాహన కలిగి ఉండాలని,తార్నాక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. బుధవారం ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నివేదన కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్ కండక్టర్లతో ఆయన మాట్లాడుతూ వ్యాధులు వాటి నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క వ్యక్తి జీవనశైలిలో మార్పులు, వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను,ఈ సందర్భంగా ఆయన వివరించారు. మానసిక ఆరోగ్యం,రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులకు తెలిపారు. మద్యపానం ధూమపా నానికి దూరంగా ఉండటం వలన ఆరోగ్యంగా ఉండవచ్చునని ఆయన అన్నారు. అత్యవసర పరిస్థితులలో సి.పి.ఆర్ చేసే విధానం ఆయన ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులు ఉద్యోగ సమయంలో ప్రతి ఒక్కరు మాస్కు ధరించి ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చునని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండటం వలన తన కుటుంబానికి అదేవిధంగా సంస్థకు మార్గదర్శిగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్ కండక్టర్లకు, హైర్ బస్ డ్రైవర్లకు బిపి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, హెల్త్ వాలంటీర్ నాగభూషణం, వెల్ఫేర్ కమిటీ సభ్యులు సైదిరెడ్డి, ఏడీసీలు, సూపర్వైజర్లు,ఆనంద్, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ రఘురామ్ రెడ్డిని కలిసిన గౌడన్నలు



**ముదిగొండ ఏప్రిల్ 8(ప్రజా జ్యోతి )**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ్ రెడ్డి మంగళవారం న్యూ లక్ష్మీపురం పర్యటనలో భాగంగా ఆయనను సువర్ణాపురం కల్లు గీత సొసైటీ సహకార సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి ఘనస్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం బాబు గౌడ్ స్వగృహంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీ రఘురామ్ రెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో పలు అంశాలపై చర్చించారు.

**గీత కార్మికుల సమస్యలు...**గీత కార్మికుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి కుమారస్వామి గౌడ్, గడ్డం బాబు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు.

**స్థానిక అభివృద్ధి...** గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గీత కార్మిక సంఘం ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుని అభివృద్ధి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే ఏ.ఎం.సి ఆనంద్



**సత్తుపల్లి ఏప్రియల్08(ప్రజా జ్యోతి)**ఆరుగాలం రైతు కష్టపడి పండించిన పంట,సరైన ధర లేకపోతే రైతు అన్ని విధాల ఇబ్బంది పడి, ధరాధళారులను నమ్మి ఎంతోమంది మోసపోయారు అనే ఉద్దేశంతో,తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం మండల పరిధిలోని రేజర్ల గ్రామం ,రామనగరం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, మీకు పండిన ఆఖరి గింజ వరకు ప్రభుత్వమే మంచి ధర ఏ గ్రేడ్ ధాన్యం రూ..2389, బి గ్రేడ్ ధాన్యం రూ.. 2369 ధర అందించి,కొనుగోలు చేస్తుందని, నేరుగా రైతు అకౌంట్లోనే డబ్బులు జమ చేస్తుందని,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామనగరం సర్పంచ్ వెంకటమ్మ,సాయిలు,రాము రేజర్ల మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్,సీనియర్ నాయకులు వెల్దుర్తి జగన్మోహనావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ఐకెపి సిబ్బంది ఉన్నారు.

## నంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. నగరంలో సరైన నంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చైన్ స్నాచింగ్ వంటి నేరాలు పాల్పడి తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ముమ్మర తనిఖీ చెప్పటారు. సరైన నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ వద్ద వాహనదారులకు 14 వేల రూపాయలు, అపోజిట్ డ్రవింగ్ చేస్తు న్న వాహనాలకు 17 వందల రూపాయలు వరకు జరిమానా విధించి, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించి,సరైన నెంబర్ ప్లేట్లు తెచ్చుకొని అమర్చిన వాహనాలకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడు తూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యంగా రోడ్లపై వాహనాలు నిలపడం ద్వారానే జరుగుతున్నాయని, అదేవిదంగా మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, రోడ్లపై తిరిగే వాహనాలకు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని సూచించారు.పెండింగ్ ఛానళ్లు చెల్లించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకుంటున్న ట్రాఫిక్ నిబంధనలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# న్యూ లక్ష్మీపురంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**ముదిగొండ ఏప్రిల్ 08(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జంగాల రాజేశ్వర్రావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ద్వారా, సాయిరామ్ హాస్పటల్స్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం బాబు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ముఖ్యంగా వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

**నిపుణులైన వైద్యుల సేవలు**

ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు రోగులకు ఉచితంగా తనిఖీలు నిర్వహించి, అవసరమైన సలహాలు మరియు మందులను సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య బృందం డా. సునీల్ కుమార్ జంగాల(ఎండీ , డి ఎమ్ ),డా. స్వాతి జంగాల (ఎంబిబిఎస్, డి . డైబ్ ),డా. వెంకటేష్ పున్న (సర్జికల్ ఆంకాలజీ నిపుణులు),డా. శ్రావణి (ఎంబిబిఎస్),డా. రేణుక (ఎంబిబిఎస్),డా. భరత్ (ఫిజియోథెరపిస్ట్) సమన్వయకర్తలు మరియు అతిథులు ఈ కార్యక్రమంలో 'సేవ్ యువర్ లివర్' ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గడ్డం, మరియు జంగాల రాజేశ్వర్రావు ముఖ్య పాత్ర పోషించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి డేగల సురేష్, పంచాయతీ సిబ్బంది మరియు బర్లగూడెం గ్రామ ప్రతినిధులు ఈ శిబిర నిర్వహణలో చురుగ్గా పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పూలే, అంబేద్కర్ జయంతి వేడుకల కోసం సింగరేణి జిఎం సన్నాహక సమావేశం



**సత్తుపల్లి ఏప్రియల్ 08(ప్రజా జ్యోతి )**సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జిఎం కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే మరియు డా.. బి.ఆర్. అంబేద్కర్ ల జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. ఈ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జీఎం చింతల శ్రీనివాస్ చర్చించారు. ఈ వేడుకల పర్యవేక్షణ కోసం సంబంధిత లైజన్ ఆఫీసర్లు, యూనియన్ ప్రతినిధులతో కూడిన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఎస్ఓ టు జీఎం బొల్లం శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ కె. సోమశేఖర రావు, ఎస్ఈ (సివిల్) ఏ. రవి కుమార్, బీసీ లైజన్ ఆఫీసర్ బుడగం రామకృష్ణ, సంక్షేమ అధికారులు, ఎస్సీ/ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఇతర అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరినారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాం ప్రారంభం

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు**



**వేంసూరు ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి** వేంసూరు మండలంలో పలు సొసైటీ లో సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ప్రారంభించిన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు భరణిపాడు వేంసూర్ వెంకటాపురం సోసైటీ లో బుధవారం ప్రారంభించటం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి,భరణిపాడు సర్పంచ్ పర్సా ప్రసాద్ ,మోరంపూడి రాంబాబు,మట్టా ప్రసాద్,మాజీ సొసైటీ చైర్మన్ కూరపాటి నాని ,పుచ్చకాయల సోమిరెడ్డి,వెల్ది జగన్మోహనరావుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ,సొసైటీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు

## రిటైర్డ్ యం ఆర్ ఓ పాకలాపాటి శాంతయ్యకు ఘనంగా నివాళులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం మరణించిన రిటైర్డ్ యం ఆర్ ఓ, సాంఘిక ఉద్యమనాయకులు పాకలాపాటి శాంతయ్య కు బుధవారం ఉదయం గృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి శాంతయ్య కు ఘనంగా నివాళులు అర్పించివారి సేవలను కొనియాడారు శాంతయ్య దళిత సామాజిక వర్గాలకు తీరని లోటని తెలిపారు ఈ కార్యక్రమంలో ముత్తమాల ప్రసాదరావు,సామాజిక సేవకుడు డాక్టర్ యం యస్ చిన్ని, జానపద గాయకుడు పాగి వెంకన్న,రిటైర్డ్ రైల్వే మేనేజర్ వినోద్,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రహదారులు అన్నీ సిసి రోడ్లు గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

- **సీనియర్ కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు**



**మధిర ప్రజా జ్యోతి** గ్రామాల్లో మట్టి రోడ్లు గా ఉన్న అంతర్గత రహదారులను సిసి రోడ్లుగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా. కోట రాంబాబు అన్నారు. మండలంలోని నిదానపురం గ్రామంలో గురువారం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు ఎంపీ కోటా నుండి సిసి రోడ్ల కు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మధిర నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉరుకులు పెట్టిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ అమరవాది సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ రత్నకుమారి, కటికల సీతారామి రెడ్డి, బొగ్గుల వీరారెడ్డి, చావలి రామరాజు, అయిలూరి జనార్ధన రెడ్డి, కపిలవాయి సత్యనారాయణ రాజు, వెంపాటి ప్రభాకర్, రమేష్, ఇర్మియా, అక్కినపల్లి నాగేశ్వరరావు, సోమ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిన్ని ఆశయాల సాధన కోసం పని చేస్తాం:మోరంపూడి

- **సత్యం 33 వ వర్ధంతి"**



**వేంసూరు,ఏప్రియల్ 08ప్రజాజ్యోతి** అమరజీవి కామ్రేడ్ పెద్దిన్ని సత్యం ఆశయాల సాధన కోసం పని చేస్తామని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండు రంగారావు తెలిపారు.బుధవారం రాత్రి వేంసూరు మండల పరిధిలోని లింగపాలెం గ్రామంలో పెద్దిన్ని 33 వర్ధంతి సభను గ్రామ సీపీఎం శాఖా,కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాండు మాట్లాడుతూ నేటి పాలకులు వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీల కతీతంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.సభకు గ్రామ శాఖా కార్యదర్శి కొత్తా అప్పారావు అధ్యక్షత వహించారు.రైతు సంఘం డివిజన్ నాయకులు రావుల రాజబాబు,సీనియర్ నేత కొత్తా సత్యనారాయణ,కొలికపోగు సర్వేశ్వర రావు లు ప్రసంగించారు.ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు.చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో: మోరంపూడి వెంకటేశ్వరరావు,మల్లూరు చంద్రశేఖర్,గ్రామ సర్పంచ్ ఎర్రా రమేష్,ఎర్రా సత్యనారాయణ,సింగపోగు కేశవరావు,రాయల చెన్నారావు, సుజాత, బేతినీ చెన్నయ్య,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన అధికారులు

- **ప్రజల సమస్యలను పట్టించు కోలేని అధికారులు**

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంఎదులా పురం మున్సిపాలిటీ 27వ వార్డులో ప్రజలు డ్రైనేజీ వాటర్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. వివరాలలో కి వెళితే పాత పెద్ద తండా డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే అప్పుడు సర్పంచ్ గా ఉన్న పాప్యానాయక్ గారు డ్రైనేజీ నీరు పోవడానికి కాలువలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ డ్రైనేజీ కాలువ పక్కన ప్లాట్ ఉన్న వ్యక్తి డ్రైనేజీ కాలువ లేకుండా సిమెంట్ గోడ ఏర్పాటు చేసి మట్టితో పూడ్చి వేయడం జరిగింది 500 కుటుంబాలు నివసిస్తున్న ఈ ఏరియాలో నిత్యం వాడుకుంటున్న మురుగు నీరు సరైన డ్రైనేజీ లేక రోడ్డుపై ఇంటి చుట్టూ మురుగునీరు చేరడం వల్ల దోమల వల్ల విష జ్వరాలు రావడం జరుగుతుంది . ఈ విషయంపై పలుమార్లు 27 వ వార్డు సంబంధించిన స్థానికులు అధికారులకు తెలియజేసిన ఎవరు పట్టించుకోవట్లేదని స్థానికులు వాపోతున్నారు.తక్షణమే మున్సిపాలిటీ వారు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.



## విద్యుత్ కార్మికుల సమ్మె



**మధిర ప్రజా జ్యోతి** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్స్, అన్మాండ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్స్ జేఏసీ పిలుపుమేరకు మధిర విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయ సమీపంలో దీక్షా శిబిరం ఏర్పాటు చేసుకొని మధిర డివిజన్ పరిధిలోని కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. కార్మికుల సమస్యలు యాజమాన్యం పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నట్లు కార్మికులు తెలియజేశారు. ఈ సమ్మెకు విద్యుత్ శాఖలోని ప్రధాన ట్రేడ్ యూనియన్స్ 327 యూనియన్, 1104 యూనియన్ మరియు టిఆర్వికే ఎస్ యూనియన్ మధిర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని పూర్తిస్థాయిలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

## గద్దర్ అవార్డు విజేత 'వనజీవి రామయ్య' చిత్ర బృందానికి ఘన సన్మానం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా,పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన 'వనజీవి రామయ్య' లఘు చిత్రం తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'గద్దర్ అవార్డు' (ఉత్తమ ప్రధమ లఘు చిత్రం )గెలుచుకున్న సందర్భంగా,ఖమ్మం నగరంలో చిత్ర బృందానికి ఘన సన్మానం నిర్వహించనున్నారు. ఖమ్మం జిల్లా అటవీ శాఖ, వాస్విక్ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి.నేడు ఉదయం 10:00 గంటలకు వేదిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం, ఖమ్మం.నంది అవార్డు గ్రహీత వేముగంటి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం పర్యావరణ పరిరక్షణపై సమాజానికి ఒక బలమైన సందేశాన్ని అందించింది.ఈ చిత్రంలో ప్రముఖ నటులు బ్రహ్మాజీ, కథానాయిక నాగరాణితో పాటు నాగ మహేష్,జి. సురేష్ బాబు,స్వాతి,త్రివేణి, కొల్లాటి చంద్రశేఖర్, చిర్ర నాగరాజు ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి మరియు ఎల్. చంద్రశేఖర్ నిర్మించారు.ఈ చిత్రానికి బల్లేపల్లి మోహన్ సంగీతం,గానం అందించగా, తోట వి. రమణ ( డి ఓ పి ) ఛాయాగ్రహణ బాధ్యతలు నిర్వహించారు. అలాగే రాంబాబు రచన సహకారం అందించగా,ఘనయాది గేయ రచన చేశారు. నేడు జరిగే వేడుకలో భాగంగా చిత్ర ప్రదర్శనతో పాటు, నటీనటులను మరియు సాంకేతిక బృందాన్ని జిల్లా యంత్రాంగం తరపున ఘనంగా సన్మానించనున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, ప్రముఖులు, ప్రకృతి ప్రేమికులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్సి కోరుతున్నారు.ఈ కార్యక్రమానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడి యా ప్రతినిధులు అందరూ హాజరై, పర్యావరణ పరిరక్షణ దిశగా సాగిన ఈ చి త్ర విజయ గాథను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రేమపూర్వకంగా కోరుతున్నాము.